సైన్స్‌తోనే మానవ మనుగడ

● విద్యాసంస్థల్లో సైన్స్ దినోత్సవం

సైన్స్‌తో మానవ మనుగడ ముడిపడి ఉందని పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అన్నారు. మంగళవారం సైన్స్ డే సందర్భంగా పలు విద్యాసంస్థల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


కాశిబుగ్గ: గోల్డెన్ త్రెషోల్డ్ హైస్కూల్‌లో..


హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో..


కేయూ లైబ్రరీలో..


న్యూశాయంపేట: బాలికల మైనారిటీ గురుకులంలో..


కాజీపేటలో..


కరీమాబాద్: తాళ్ల పద్మావతి స్కూల్‌లో..


హసన్‌పర్తి: మాంటిస్సోరీ విద్యాసంస్థలో..


హన్మకొండ: నక్కలగుట్టలోని శ్రీ చైతన్య స్కూల్‌లో..


హనుమకొండ స్పెక్ట్రా గ్లోబల్ స్కూల్‌లో..


టీఎస్ఎస్పీ కృష్ణవేణి బెటాలియన్ స్కూల్‌లో..


నయీంనగర్: ఏకశిల హైస్కూల్‌లో..


ఖిలావరంగల్: రెనాల్డ్స్ స్కూల్‌లో..


మడికొండ: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల


కాజీపేట అర్బన్: రీజినల్ సైన్స్ సెంటర్‌లో..


వరంగల్ చౌరస్తా: వరంగల్ కృష్ణ కాలనీలో..


కాజీపేట అర్బన్: జేవీవీ జిల్లా కార్యాలయంలో..


హన్మకొండ అర్బన్: వడ్డేపల్లి పింగిళి కళాశాలలో..


రామన్నపేట: ఎల్బీ కళాశాల పీజీ కేంద్రంలో..

క్లుప్తంగా

ఆర్టీసీలో సర్వేశం సేవలు ప్రశంసనీయం



హన్మకొండ: ఆర్టీసీకి ఆర్ఎం సీసీగా దాసరి సర్వేశం అందించిన సేవలు ప్రశంసనీయమని టీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలత అన్నారు. ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం సీసీ కమ్ పీఏ దాసరి సర్వేశం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో ఆత్మీయ అభినందన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ఎం జె.శ్రీలత మాట్లాడారు. విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు కలిగిన అధికారుల మధ్య ఎంతో సమన్వయంతో పని చేసి ప్రతి ఆర్ఎం నుంచి అభినందనలు అందుకోవడం విశేషమన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లను రూపొందించి అధికారులకు చేదోడుగా నిలిచారన్నారు. అనంతరం సర్వేశం తన అనుభవాలను పంచుకున్నాడు. డిప్యూటీ ఆర్ఎం మాధవ రావు, అకౌంట్స్ ఆఫీసర్ నూకల మల్లారెడ్డి, ఆర్టీసీ ఐటీఐ ప్రిన్సిపాల్ వంగాల మోహన్ రావు, డిపో మేనేజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో పూజలు



మడికొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ ఎస్సీ కాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శుద్ధ నవమిని పురస్కరించుకొని స్వామి వారికి అభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కి సురేందర్ కుటుంబ సభ్యులు ఆలయానికి పంచలోహ ఉత్సవ విగ్రహాలు, ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కన్వెన్షన్ హాల్ అధినేత బక్కి అవినాష్ కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాసు, అధ్యక్షుడు రాసమల్ల వెంకటస్వామి, వస్కుల పెద్ద రాజు, వస్కుల శంకర్, నాగరాజు, దేవేందర్, కొప్పుల నవీన్‌యాదవ్, గడ్డం కుమారస్వామి, వస్కుల రామ్‌లక్ష్మణ్, జనుకుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ రూరల్: గ్రూప్–2, 3, 4 పరీక్ష రాసే ఎస్సీ అభ్యర్థులు ఉచిత శిక్షణ పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్(అదనపు పూర్తి బాధ్యతలు) గుర్రాల జీవరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మార్చి ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మూడు నెలలపాటు వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో వారికి శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 93463 74583, 97047 35235 నంబర్లలో కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

సన్మానం



హసన్‌పర్తి: వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ డిప్యూటీ గవర్నర్‌గా నియమితులైన మారపల్లి రాంచెంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. వాకర్స్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించగా.. స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆకుతోట రమేష్, సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్‌కు..

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వాకర్స్.వాగ్బాట యోగా వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల మధు ఆధ్వర్యంలో మంగళవారం వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్, డిప్యూటీ గవర్నర్ నిరంజన్‌రెడ్డి, నవీన్‌కుమార్‌ల సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాగ్బాట, వాకర్స్ ప్రతినిధులు నిరంజన్‌రెడ్డి, నవీన్‌కుమార్, మార్గం నవీన్, గుర్రపు రామచందర్, రాంబాబు, వేణు, సాంబయ్య,కుమార్, మోహన్, చిన్న , ప్రతాప్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు పెంచాలని మంగళవారం కేయూకు వచ్చిన రాష్ట్ర ఉన్నతవిద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రిని కేయూ కాంట్రాక్టు అధ్యాపకులసంఘం బాధ్యులు కోరారు. ఈసందర్భంగా ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. 30శాతం వేతనాలను పెంపుదల చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆర్‌డీ ప్రసాద్, గడ్డం కృష్ణ, చీకటి శ్రీనివాస్, మధుకర్, రవీందర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

మనలో మార్పుతో సమాజంలో మార్పు


మాట్లాడుతున్న లాయఖ్ అహ్మద్‌ఖాన్

న్యూశాయంపేట: మనలో మార్పుతోనే సమాజంలో మార్పు వస్తుందని జమాతే ఇస్లామీ–హింద్(జేఐహెచ్) జాతీయ కార్యదర్శి లాయఖ్ అహ్మద్ ఖాన్ అన్నారు. సోమవారం రాత్రి వరంగల్ నగరంలోని ఓ హోటల్‌లో హనుమకొండ, వరంగల్, ఖిలావరంగల్ జేఐహెచ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోషల్ చేంజ్ అండ్ పొలిటికల్ డిస్‌కోర్స్ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా కన్వీనర్ ఉమర్‌ఫరూఖ్, సయ్యద్ అజరుద్దీన్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ముస్లిం ఇంటలెక్చువల్స్, మత పెద్దలు, వివిధ ఎన్‌జీఓలు యువత సమాజ సేవతో పాటు పేద వర్గాల అభ్యున్నతికోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరో అతిథి హైదరాబాద్, నల్లగొండ, రంగారెడ్డి ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ప్రొఫెసర్ అన్వర్ అలీఖాన్ మాట్లాడుతూ రాజకీయంగా, విద్యాపరంగా ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. సమావేశంలో అమూమాత్ సంస్థ ప్రధాన కార్యదర్శి ఖాలిదా పర్వీన్, సయ్యద్ మసూద్, అబ్దుల్ ఖుద్దూస్, అన్వర్, ముఫ్తీ మినాజ్ అహ్మద్, నదీం బేగ్, అఫ్జల్ మోహియొద్దీన్,మధార్‌సాహెబ్, సయ్యద్ అక్బర్, షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు

ఖిలా వరంగల్: వరంగల్ ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల అక్రమాలు, ఓడీసీఎంఎస్ రేషన్ షాపుల కేటాయింపులు, నియామకాలు, కిరోసిన్ పంపిణీ నిలిపివేసిన లబ్ధిదారులకు కేటాయించిన నిధులపై మంగళవారం డిల్లీలోని సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ నందు ఫిర్యాదు చేసినట్లు సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, రాష్ట్ర వినియోగదారుల మండలి అధ్యక్షుడు, జాతీయ సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కూడా అవకతవకలకు పాల్పడే 118 రేషన్ డీలర్లు, ఓడీసీఎంఎస్‌లో నలుగురు అర్హత లేని వారిని, వారసులపేరిట వారసులు కానీ వారిని నియామకాలు చేపట్టారని, వీరిపై ఈడీ ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆలాగే, కిరోసిన్ లబ్ధిదారుల పంపిణీ కోసం కేంద్రం కేటాయించిన నిధులపై ఫిర్యాదు చేశామని, విచారణ సమయంలో సీసీఐ ప్రతినిధులను భాగస్వాములను చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.

ప్రీతి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి


హన్మకొండ: ధర్నా చేస్తున్న విద్యార్థులు, నాయకులు

కేయూ క్యాంపస్: వైద్యవిద్యార్థిని ప్రీతి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐడీఎస్ఓ కాకతీయ యూనివర్సిటీ కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం కేయూలోని విద్యావిభాగంలో ఏఐడీఎస్ఓ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడారు.

ప్రీతిది ప్రభుత్వ హత్యే

హన్మకొండ: ధరావత్ ప్రీతిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు ఆరోపించారు. మంగళవారం హనుమకొండలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి కాకతీయ మెడికల్ కళాశాల పీజీ విద్యార్థిని ధరావత్ ప్రీతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్‌పి మహిళా జోనల్ కన్వీనర్ అడ్లూరి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటేరు చక్రి,నాయకులు కందుకూరి కిషోర్, దరిగి ధన్ రాజ్, కన్నం సునీల్, వేల్పుల రఘు, నగేష్ ,యశ్వంత్ పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

హసన్‌పర్తి: ఆత్మహత్య చేసుకున్న మెడికో ప్రీతి మరణంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు దాస్రం నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.

టైలర్లను ప్రభుత్వం ఆదుకోవాలి


వేడుకలో పాల్గొన్న టైలర్లు

కాజీపేట: ప్రస్తుత రెడీమెడ్ యుగంలో టైలర్లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని మాస్టర్స్ టైలర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు సోమ వెంకటేష్ కోరారు. మంగళవారం కాజీపేట చౌరస్తాలోని ట్రిబుల్ ఎస్ కాంప్లెక్స్ ఆవరణలో టైలర్స్ డే వేడుకలను పురస్కరించుకుని జెండాను ఎగురవేసి విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల ఫలితంగా దక్కిన తెలంగాణ రాష్ట్రంలో చేతి వృత్తులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న సీనియర్లను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సోమ ప్రకాష్, ఓదెల శ్యాంసుందర్, శనిగరపు శంకర్, శ్రీనివాస్, అనిల్, కనకయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం


హసన్‌పర్తి: పనులు ప్రారంభిస్తున్న అరుణకుమారి

హసన్‌పర్తి: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల నిరుపేదలకు రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందుతోందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. 56వ డివిజన్ గోపాలపురంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డ్‌ల ఉచిత నమోదు కార్యక్రమం మంగళవారం చేపట్టారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి అమృత రావు, డివిజన్ ఉపాధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి పేరాల సురేందర్‌రావు, నాయకులు రాంచందర్, సమ్మయ్య, శివాచారి,సుమన్ పాల్గొన్నారు.

కేంద్ర నిధులతో అభివృద్ధి

కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కార్పొరేటర్ అరుణకుమారి అన్నారు. ఒకటో డివిజన్ పెగడపల్లిలో సుమా రు రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న బస్తీ దవా ఖానా నిర్మాణ పనులను మంగళవారం ఆమె ప్రారంభించి, మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యకమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ అనిల్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు లింగయ్య, ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్, డాక్టర్ రవియాదవ్ పాల్గొన్నారు.

మార్కెట్‌లో అగ్రికల్చర్ విద్యార్థుల పరిశీలన


డీఎంఓతో మాట్లాడుతున్న విద్యార్థులు

వరంగల్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ(అగ్రికల్చర్) ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఏనుమాములలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పత్తి, మిర్చి యార్డులను సందర్శించి.. క్రయ, విక్రయాలను పరిశీలించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావుతో కార్యాలయంలో భేటీ అయ్యారు. మార్కెట్‌కు వచ్చే పత్తి, మిర్చి, పసుపుతోపాటు ఇతర పంటల వివరాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ.రాహుల్, సహాయ కార్యదర్శి జన్ను భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేనున్నాను.. సమస్యలు పరిష్కరిస్తా..


వ్యాపారికి కరపత్రం అందజేస్తున్న సురేఖ

వరంగల్ చౌరస్తా: నేను ఉన్నాను మీ సమస్యలను పరిష్కరిస్తానని, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మాజీ మంత్రి కొండ సురేఖ భరోసా కల్పించారు. మంగళవారం వరంగల్ నియోజక వర్గంలోని 27వ డివిజన్‌లో హాథ్ సే హాథ్ యాత్ర కార్యక్రమంలో తొలుత గిర్మాజీపేట కూరగాయాల మార్కెట్‌కు సమీపంలోని బొడ్రాయికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. డివిజన్‌లోని గోవిందరాజుల గుట్ట, సీకేఎం ఆస్పత్రి ఏరియా, హెడ్ పోస్టాఫీస్, ఎల్‌బీఆర్ నగర్, దయానంద కాలనీ, యాకుబ్ పురా, అబ్బనికుంట ప్రాంతాల్లో యాత్ర కొనసాగింది. టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లగొండ రమేష్, సదానందం, కృష్ణ, రవీందర్, ప్రభాకర్, లాజర్, కమల్, విశాల్ బాబు, వీర ప్రతాప్, శారద, రజిత, కీర్తి, సదానందం, రాజేందర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు


పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్

న్యూశాయంపేట: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ అన్నారు. మంగళవారం వరంగల్ చింతల్ ఏసిరెడ్డి నగర్‌లో రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న పైపులైన్ పనులను డిప్యూటీ మేయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ మసూద్, గడల రమేశ్, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి



కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీని మంగళవారం కార్పొరేటర్ పరిశీలించి, కాలనీలో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మంచినీటి పైపులైన్ పనులు ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ శంభునిపేట దూపకుంట రోడ్డులోని ఎంఎం నగర్ కాలనీలో మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీటి పైపులైన్ల ఏర్పాటు పనులను మంగళవారం ప్రారంభించారు. అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి, మాట్లాడారు. వేసవిలో ప్రజలందరికీ తాగునీరు అందించే లక్ష్యంతో పనులను చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బోగి సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'తూర్పు'లో బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదు



కాశిబుగ్గ: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆనంద్ అన్నారు. మంగళవారం మామిడాల సతీష్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ ఓ సిటీరోడ్డులోని కరెంట్ కార్యాలయం సమీపంలో బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నయన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు మంతెన ఆమరీష్, సముద్రాల పరమేశ్వర్, కుసుమ సతీస్, రఘునారెడ్డి, రాఘవచారి, అజయ్, సుదర్శన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పైకి వెళితే చర్యలు

హసన్‌పర్తి: దేవన్నపేటశివారులోని సర్వే నంబర్ 190 భూమి పైకి వెళ్తే చర్యలు తప్పవని తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు హెచ్చరించారు. అసైన్డ్ చేశారని పట్టాదారులు, ఖరీదు చేశామని కొనుగోలుదారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సర్వే కొనసాగుతోందన్నారు. తదుపతి ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చే వరకు ఎవరూ వెళ్లొద్దని తహసీల్దార్ తెలిపారు. ఇదిలా ఉండగా, తమకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీ చేయాలని కోరుతూ పట్టాదారులు తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సాయం



మడికొండ: రోడ్డు ప్రమాదానికి గురై ఇటీవల మృతి చెందిన మడికొండ గ్రామానికి చెందిన నాగవెల్లి నరేష్ కుటుంబ సభ్యులకు తమ వంతుగా మడికొండ నాయిబ్రహ్మణ సంఘం సభ్యులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. సాయం అందజేసిన వారిలో తాడూరి మోహన్, ఎలికంటి భిక్షపతి, బాబు, శ్రీనివాసు, శివాజీ, పైడిపాల రవీందర్, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

లాంఛనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం


బ్రహ్మోత్సవాలను ప్రారంభిస్తున్న పండితులు

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో మంగళవారం సాయంత్రం శ్రీవెంకటేశ్వరస్వామి 21వ బ్రహ్మోత్సవ వేడుకలను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య లాంఛనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో రుత్వికులు స్వస్తి వాచనం, విశ్వక్సేనారాధనతో పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పద్మావతి, గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల ఎదుట జ్యోతి ప్రజ్వలనగావించారు. పండితులు భక్తులకు రక్షబంధనం కట్టి ఉత్సవాల నిర్వహణకు కంకణ బద్ధులను చేశారు. నేడు బుధవారం ధ్వజారోహణం, యాగశాలలో అగ్నిప్రతిష్ఠ చేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంజాల అశోక్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మేజర్ వడ్డెపల్లి నరేందర్, కార్యవర్గ సభ్యులు ఉత్సవాల్లో భాగస్వామ్యం పంచుకున్నారు.

చిరు వ్యాపారికి చేయూత

కాజీపేట: జీవనోపాధి లేకుండా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి కూరగాయల వ్యాపారం చేసుకోవడానికి చేయూతనందించారు. కాజీపేట 62వ డివిజన్ వైఎస్సార్ నగర్ కాలనీకి చెందిన కొలుగూరి శారదకు తోపుడుబండిపాటు వారం రోజులపాటు విక్రయించేందుకు కూరగాయలను కొనుగోలు చేసి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మేకల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.